# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 381 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.29.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## ఎన్టీఆర్ కు ప్రధాని మోదీ నివాళి




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28**

గొప్ప దార్శనికుడని ఎన్టీఆర్ ను కొనియాడిన మోదీ ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు వెల్లడి నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్న ప్రధాని నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన నటించిన పాత్రలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటూనే ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మోదీ ఆయనకు నివాళులర్పించారు. తెలుగు సినీ రంగంలో ఎన్టీఆర్ విశిష్ట నటుడని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేసిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఎన్టీఆర్ నుంచి ఎంతో ప్రేరణ పొందామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కడుతుంటే అది స్కామ్ అని నన్ను విమర్శిస్తున్నారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పిల్లలకు 25 వేల కోట్లు ఖర్చు పెట్టి పాఠశాలలు కట్టాల్సిన అవసరం ఏముంది అని నన్ను విమర్శిస్తున్నారు మేము కార్పొరేట్ కాలేజీలతో పోటీ పడే లాగా ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల 200 కోట్లు పెట్టి కడుతున్నాము – సీఎం రేవంత్ రెడ్డి

## 29 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28**

కారుణ్య నియామకం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుటుంబంలో సీఎం రేవంత్ సంతోషం నింపారు. హెడాకానిస్టేబుల్గా పనిచేస్తున్న వరంగల్ కు చెందిన భీమ్సింగ్ 1996 SEP 24న ఎన్కౌంటర్లో చనిపోయారు. తండ్రి ఉద్యోగం కోసం కుమార్తె రాజశ్రీ దరఖాస్తు చేయగా, సాంకేతిక కారణాలతో గత ప్రభుత్వాలు ఉద్యోగం ఇవ్వలేదు. వర్ధన్నపేట ఎం.ఎల్.ఎ నాగరాజు సీఎందృష్టికి విషయం తీసుకెళ్లగా, ఆయన చొరవతో ఆమెను హోంశాఖలో జూ. అసిస్టెంట్గా నియమించారు.

## కాళేశ్వరం విచారణకు హాజరుకానున్న కేసీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, ఆ విషయంపై లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్రప్రభుత్వం నియమించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరవ్వాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత నిర్ణయించడం పెను సంచలనంగా మారింది. జూన్ 5న విచారణకు హాజరవ్వాలంటూ జస్టిస్ ఘోష్ కమిషన్ నోటీసులు పంపిన నేపథ్యంలో ఆయన హాజరవుతారా? లేదా అనే విషయమై కొద్ది రోజులుగా సస్పెన్స్ కొనసాగుతుండగా కేసీఆర్ తాజా నిర్ణయం వెలువడింది. జూన్ 6న మాజీ మంత్రి హరీష్ రావు, 9న మాజీమంత్రి, ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్ లు హాజరవ్వా లంటూ కమిషన్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. విచారణకు హాజరవుతామని హరీష్, ఈటల ఇప్పటికే ప్రకటించగా, ఇప్పుడు కేసీఆర్ నిర్ణయం వెలువడింది. దీంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. నోటీసు అందిన తర్వాత అనేక పరిణామాలు విచారణకు రావాలని నోటీసు అందుకున్నప్ప టి నుంచి పార్టీలో కాళేశ్వరం కమిషన్ ముందుకు హాజరు కావాలా లేదా అని పార్టీలో తర్జనభర్జన జరిగింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో సన్నిహితులతో పలుమార్లు ఈ అంశంపై చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, ఆ విషయంపై లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్రప్రభుత్వం నియమించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరవ్వాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత నిర్ణయించడం పెను సంచలనంగా మారింది. జూన్ 5న విచారణకు హాజరవ్వాలంటూ జస్టిస్ ఘోష్ కమిషన్ నోటీసులు పంపిన నేపథ్యంలో ఆయన హాజరవుతారా? లేదా అనే విషయమై కొద్ది రోజులుగా సస్పెన్స్ కొనసాగుతుండగా కేసీఆర్ తాజా నిర్ణయం వెలువడింది. జూన్ 6న మాజీ మంత్రి హరీష్ రావు, 9న మాజీమంత్రి, ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్ లు హాజరవ్వా లంటూ కమిషన్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే.

## ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గా చుంచు కుమార్ ..!

### చుంచు కుమార్ నాయకత్వంలో ప్రజా ధర్మం...! ప్రజల సమస్యలపై ధర్మయుద్ధానికి నూతన ఆరంభం..!"



మంగపేట/ములుగు జిల్లా, నివాస్ న్యూస్ న్యూస్, మే 28: తెలంగాణ రాజకీయాల్లో నైతిక విలువలు, ప్రజాసేవ ధ్యేయాలు క్రమంగా విస్మృతమవుతున్న నేపథ్యంలో, ప్రజల కోసం ప్రజలతో కలిసి నడిచే రాజకీయ మార్గాన్ని చూపేందుకు ప్రజా ధర్మ పార్టీ కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికింది. ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ధైర్యవంతుడు చుంచు కుమార్, ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. ఆవిర్భావ సభకు ప్రజల ఆశీస్సులు – ధర్మ ఉద్యమానికి శ్రీకారం: మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో జరిగిన ప్రజా ధర్మ పార్టీ ఆవిర్భావ సభ, అనేక మంది ప్రజలు, యువత, సంఘ సేవకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతంగా జరిగింది. సభ మొత్తం ప్రజల ఆశయాలకు ప్రతిరూపంగా, నూతన ఆశావహతకు ప్రేరణగా నిలిచింది.

చుంచు కుమార్ ప్రసంగంలో ముఖ్యాంశాలు:

"రాజకీయాన్ని డబ్బు సంపాదన గోదాముగా కాకుండా ధర్మయాగంగా మలచాలి."

"నాయకత్వం అంటే పదవి కాదు, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమే నిజమైన నాయకత్వ లక్షణం."

"ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సమయం వచ్చింది."

"మా పార్టీ ప్రతి కార్యకర్త ఒక ధర్మ సైనికుడు – ప్రజల కోసం పని చేసే సేవకుడు."

ధర్మ సైనికునిగా చేసిన ప్రతిజ్ఞలు:

ప్రజల సమస్యలే మా రణధ్వజం

ధర్మం, నీతి, నిజాయితీ, సేవతత్వమే మా మూలస్తంభాలు

ప్రతి పేద సమస్యకు పరిష్కారం మా ధ్యేయం

ప్రజల గుండెల్లో గుడి కట్టే నాయకత్వం మా లక్ష్యం

జాతీయ నాయకుల సమర్పిత వ్యాఖ్యలు: పార్టీ జాతీయ అధ్యక్షుడు ఇసంపల్లి వేణు, గౌరవ సలహాదారు శ్రీనివాస్ తదితరులు సభలో పాల్గొని మాట్లాడుతూ:

"చుంచు కుమార్ నాయకత్వంలో ప్రజాధర్మం ఒక పార్టీ కార్యక్రమం కాదని, అది ప్రజల హక్కుల కోసం సాగే ఉద్యమం. ఆయన పదవికి కాదు, బాధ్యతకి విలువిచ్చే నాయక సైనికుడని అన్నారు."

పరిపక్వ నాయకత్వానికి ప్రజల ఆదరణ:

ఈ సభ ద్వారా చుంచు కుమార్ నాయకత్వానికి ప్రజలు ఇచ్చిన ఆదరణ స్పష్టంగా కనిపించింది. పార్టీ కంటే పైగా, ప్రజల న్యాయం కోసం సాగుతున్న ఈ ధర్మ యాత్ర ప్రజల ఆశల ప్రతిరూపంగా మారుతోంది. ప్రతి గ్రామంలో ఒక ధర్మ సైనికుడిని తయారు చేయాలన్న సంకల్పం – న్యాయ సమాజ నిర్మాణానికి భవిష్యత్తు బీజం వేస్తోంది. చుంచు కుమార్ ప్రజల హక్కుల కోసం చేసే ఈ ధర్మయాత్ర, రాజకీయాల్లో ధర్మానికి, నైతికతకు ప్రాధాన్యం చాటి చెప్పే ఉద్యమంగా మారుతోంది. తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచే నిత్య సేవకుడిగా, ఒక నిర్భయ ధర్మసైనికుడిగా చుంచు కుమార్ ఆవిర్భావం రాజకీయ చరిత్రలో ఓ మలుపు.

## ఎన్ టి ఆర్ ఆర్ జయంతి తెలుగుజాతి శిఖరం- మరో వందేళ్లయినా తగ్గదు వైభవం !

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28**




వరి అన్నం తినడం అనేది ఓ లగ్జరీ అయిన రోజుల్లో ప్రజలందరూ సమానంగా అన్నం తినాలని రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని తెచ్చారు ఎన్టీఆర్. 1983 ప్రాంతంలో చాలా మందికి జొన్నలే ఆహారం. తక్కువ ధరకు వచ్చేవి. బియ్యం కొనడం చాలా ఖరీదు. అందుకే ఎన్టీఆర్ రెండు రూపాయలకే కేజీ బియ్యాన్ని తెచ్చి నిరుపేదలు కూడా అన్నం తినేలా చేశారు. ఆకలి విలువ తెలిసిన అటువంటి నేత చరిత్రలో నిలిచిపోతారని అప్పుడే నిర్ణయం అయిపోయింది. ఆ రెండు రూపాయల కేజీ బియ్యం పథకం ఇప్పటికీ కొనసాగుతోందంటే.. ఆయన ముద్ర ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇది మచ్చుకు ఒక్కటి మాత్రమే. తెలుగుకు ఎక్కడైనా ఓ రూపం ఇవ్వాల్సి వస్తే ముందుగా కనిపించేది ఎన్టీఆర్. తెలుగుజాతి గురించి చెప్పుకోవాలంటే ఎన్టీఆర్‌తో ప్రారంభించుకోవాలి. అంతగా తనదైన ముద్ర వేశారు. ఎవరైనా ఓ రంగంలో ఉన్నత స్థానానికి వెళ్తారు. ఆ రంగంలో దశాబ్దాల పాటు తనదైన ముద్ర వేసిన తర్వాత మరో రంగంలోకి ప్రవేశించి అక్కడా అదే స్థాయిలో రాణించడం మామూలు విషయం కాదు. అటు సినీ రంగంలో దిగ్గజంగా ఎదిగి.. వెంటనే రాజకీయ రంగంలోనూ అదే స్థాయిలో సంచలనాలు నమోదు చేశారు. ప్రజల జీవితాల్లో ఊహించని మార్పులు చేశారు. నేటి తరానికి ఎన్టీఆర్ పాఠాలుగా తెలుసు. కానీ ఆయన పాలనా సంస్కరణల వల్ల, ఇచ్చిన అవకాశాల వల్ల బాగుపడిన కుటుంబాలు ప్రతి గ్రామంలోనూ ఉంటాయి. తెలంగాణలో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకత్వాలను పెంచారు. టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన వారు ఇప్పటికీ అగ్రనేతలుగా ఉన్నారు. వారితో తెలంగాణ బహుజన సమాజం రాజకీయంగా బలపడింది. ఎన్టీఆర్ సినిమా రంగ విజయాలు, రాజకీయ విజయాలు ఎప్పటికప్పుడు నిత్యనూతనంగానే ఉంటాయి. క్షుద్ర రాజకీయాల యుగంలో, సోషల్ మీడియా ప్రపంచంలో ఎన్టీఆర్ పై తప్పుడు ప్రచారాలు చేసే వారూ ఉంటారు. సినీ రంగం నుంచి రాజకీయ రంగంలోకి వచ్చిన తర్వాత కుల ముద్ర పడకుండా ఉండదు. కొంత మంది వ్యతిరేకించడం సాధారణం. ఆ రాజకీయ వ్యతిరేకతల వల్ల ఆయన ఘనతను తగ్గించే ప్రయత్నం చేస్తూంటారు. కానీ ఆ ప్రయత్నాలన్నీ ఆకాశంలో రాళ్లేసినట్లే. ఎందుకంటే ఎన్టీఆర్ తెలుగు జాతి చరిత్రలో ఓ శిఖరంగా నిలబడ్డారు. ఆయనను అందుకునే .. రాళ్లేసేంత స్థాయికి ఇంకా ఎవరూ రాలేదు. భవిష్యత్‌లో రాలేరు. ఎందుకంటే ఆయన తెలుగుజాతి నిలువెత్తు సంతకం మరో వందేళ్లయినా తగ్గదు వైభవం ! జోహార్ ఎన్టీఆర్

## 15 రోజుల్లో కడప ఉక్కు పనులు




కడప **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఉక్కు పరిశ్రమ పనులు 15 రోజుల్లో ప్రారంభం కానున్నాయని టిడిపి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారు. మహానాడు ప్రాంగణం వద్ద మంగళవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని చెప్పారు. భూములతోనే రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షిస్తామని చెప్పారు. 'మా వద్ద ఉన్న పరికరం (టూల్) భూములే వాటిని చూపించే పరిశ్రమలను తీసుకువస్తాం' అని అన్నారు. ఉర్సా సంస్థకు మార్కెట్ ధర ప్రకారమే భూములు కేటాయించామని చెప్పారు. 99పైసలకే ఇచ్చినట్లు నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని అన్నారు. రానున్న ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## జెడ్పీ హెచ్ ఎస్ సాంబయ్యగూడెం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### సామాజిక బాధ్యతతో మొక్కలను నాటారు.





**నివాస్ న్యూస్ మణుగూరు**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో సామాజిక స్పృహ మరియు సామాజిక బాధ్యతతో స్కూల్ గ్రౌండ్ లో మొక్కలను నాటడం పలువురికి ఆదర్శం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంబయ్యగూడెం లో 2001బి 2002 పదవ తరగతి బ్యాచ్ (స్కూల్ మొట్టమొదటి పదవ తరగతి బ్యాచ్) విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఈ బ్యాచ్ ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పవిత్ర స్నేహానికి చిహ్నమని అన్నారు. జీవితంలో కడవరకు నీడల మనల్ని కనిపెట్టుకొని ఉండేదే స్నేహం అన్నారు. 24 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు తమ యొక్క పాత తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. గురువుల యొక్క పాత్ర జీవితంలో ఎంతో ఉంటుందని గురుదక్షిణగా వారిని ఈ సందర్భంగా గౌరవించుకోవడం తమ అదృష్టమని అనుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్,ఎన్ సత్య నారాయణ,ఎస్ శ్రీను,ఆర్ శ్రీను షేక్ షాబుద్దీన్,శుద్ధపల్లి చెన్నారెడ్డి లను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు కే దీపక్, ఎండి శంషుద్దీన్ డి వీరభద్రం పులిగిల్ల అశోక్,కే.నరేష్ పి నవీన్,బి.సంజీవ,పి.సాయి బాబు,జయ,సాయిబాబు, సచ్చ గిరి వరప్రసాద్,ఎస్కే. ఖలీల్, ఎస్కే రఫీ, కృష్ణకుమారి సరిత,ఏ.సతీష్,జి.నరసింహా రావు, తదితరులు పాల్గొన్నారు

## మాగనూర్. లో 35. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 35 మంది లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరామిరెడ్డి, ఆనంద్ ,కొత్తపల్లి శంకర్ నరసింహ, వడ్వాట్ రవి ,పెగడబండ నరసింహారెడ్డి, పాండు ఆంజనేయులు సిద్దు.తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 28**

పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లికలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తొలి కాన్పులో కూడా మగ బిడ్డ.. చాలకాలం గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి. పర్యవేక్షించిన డి సి హెచ్ ఎస్ డాక్టర్. రవిబాబు. ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచిన కలెక్టర్ చర్య.కార్పొరేట్, ఇతర పెద్ద హాస్పిటల్స్ ను వదిలి కేవలం సి హెచ్ సి లో కాన్పు చేయించుకోవడం తో ప్రభుత్వ వైద్యం లో కింద స్థాయి వరకు ఎలా బలోపేతం అయ్యాయో ఈ సంఘటన రుజువు చేస్తుంది.

## మంద కృష్ణ మాదిగ: నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం



నివాస్ న్యూస్ ప్రతినిధి.వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. 'పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు. వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటుంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

## పరుగు పందెంలో విజయం సాధించిన బాలబాలికలు.



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా సబ్ జూనియర్స్ డే అండ్ / నైట్ అథ్లెట్స్ చాంపియన్ షిప్ నిర్వహించారు. అందులో భాగంగా అండర్ 8, అండర్ 10, అండర్12, బాల బాలికలకు పరుగు పందాలు 60 మీటర్స్, 200 మీటర్స్ నిర్వహించారు. ఈ పరుగు పందాలలో రామవరం సాధన గ్రౌండ్ లో నిర్వహిస్తున్నటువంటి సమ్మర్ కోచింగ్ క్యాంపుకు చెందిన 6 బాల బాలికలకు సిల్వర్ మెడల్స్, బ్రౌన్స్ మెడల్స్ సాధించారు. అండర్ 8 లొ రుత్విక, సృజన, 60 మీటర్స్, 200 మీటర్స్, లోను సిల్వర్ సాధించారు. హర్షిక షాట్ పుట్ లొ బ్రౌన్సు మెడల్ సాధించగా, నాశ్వక్ అండర్ 10 బ్రౌన్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ కోచ్ రియాజ్ పాషా మాట్లాడుతూ సమ్మర్ కోక్ కి పంపించడం వలన పిల్లల లొ ఉన్నటువంటి ప్రతిభను గుర్తించి గత రాత్రి జరిగినటువంటి పోటీలకు తీసుకువెళ్లడం జరిగిందని తక్కువ సమయంలోనే పిల్లలు క్రీడలపై ఆసక్తి చూపడం వలన ఈ రోజున 60 మంది పిల్లలలో ఆరు మెడల్స్ సాధించగలిగామని ఇదే ప్రోత్సాహం తల్లిదండ్రులు మీరు చదివే పాఠశాలలో గుర్తిస్తే వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు తయారు చేయవచ్చు అని కోచ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కడపలో ఉద్రిక్తత.. టీడీపీ, వైసీపీ మధ్య గొడవ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28**

కడప జిల్లా పులివెందులలో ఉద్రిక్తత నెలకొంది. మహానాడు సందర్భంగా పులివెందులలోని పలు కూడళ్లలో టీడీపీ ఏర్పాటు చేసిన జెండాలు, ఫ్లెక్సీలను వైసీపీ శ్రేణులు తొలగించాయి. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. పులివెందులలో వైసీపీ నేతలు గూండాగిరి చేస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే, వైసీపీ నేతలు పీకేసిన జెండాలను టీడీపీ నేతలు తిరిగి కట్టినట్లు తెలుస్తోంది.

## వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతంమ్...






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి. కాళ్లపై నిలబడి, వారి కుటుంబాన్ని చక్కగా పోషించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలనే మంచి ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అన్ని జిల్లా కలెక్టర్లందరితో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిరుద్యోగయువతను ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. జూన్ నెలలో 50 వేల నుండి లక్ష వరకు గల దరఖాస్తులకు, లక్ష నుండి 2 లక్షల వరకు జూలై మాసంలో, 2 లక్షల నుండి 4 లక్షల వరకు గల దరఖాస్తులను ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో మంజూరీ ఉత్తర్వులు, గ్రౌండింగ్ చేయడం వంటి ప్రక్రియ జరుగుతుందన్నారు. జూన్ నెలలో అందించే 50 వేలు, లక్ష లోపు దరఖాస్తుదారుల జాబితాలను పరిశీలించి తమ తమ జిల్లా ఇంఛార్జి మంత్రులకు కలెక్టర్లు అందజేయాలని సూచించినారు. చిన్న చిన్న గ్రామాలలో ఒకేరకమైన యునిట్లను గ్రౌండింగ్ చేయకుండా, భవిష్యత్తులో కూడా కొనసాగించే విధంగా యూనిట్లను ఎంచుకునేలా అభ్యర్థులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. యువతకు సామర్థ్యం పై నమ్మకంతో ఇన్వెస్ట్ చేసుకునేలా వ్యాపారం చేసి లాభం పొందేలావారికి అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రత్యేక అధికారులను నియమించి వారికి ఏవైన సమస్యలు ఎదురైతే అవసరమైన సహాయ సహాకారాలు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డిఆర్డిఓ సాంబశివరావు, బిసి వెల్ఫేర్ అధికారిఝాన్సీలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఎల్డిఎం, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి కాంతమ్మ, పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనికి





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈ రోజు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి ఏదులాబాద్, మాదారం మరియు ప్రతాపసింగారం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనికి నిర్వహించి కొనుగోలు కేంద్రం రికార్డులు పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ధాన్యం తూకం చేసిన వెంటనే రైస్ మిల్లుకి తరలించవలసినది గా సూచించడం జరిగింది మరియు ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అవసరమైన టార్పాలిన్లు తూకం యంత్రాలు, తేమ మీటర్ లను తగు మొత్తంలో ఏర్పాట్లు చేయవలసిందిగా కొనుగోలు కేంద్ర ఇన్చార్జ్ లకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొన్న వెంతనే ట్యాబ్ (ఆన్లైన్) లో రైతు వివరములు నమోదుచేయవలసిందిగా దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానంలో దర్శనం చేసుకున్న లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు కేతావత్ సందీప్ కుమార్ దంపతులు





తిరుపతి జిల్లా మే,28 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో మరియు హతి రామ్ మట్ ను దర్శించుకున్న లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ సెహ్వాగ్ తమిళనాడు నైవేలి నుండి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కేతావత్ మాధవి సందీప్ కుమార్ దివిన్ నియా శ్రీ బుడ్డి కుటుంబ సభ్యులు మరియు లకావత్ సుమన్ తిరుమల తిరుపతి దేవస్థానం లో దర్శనం ఈరోజు పూర్తిచేసుకుని ఆకాశగంగా శ్రీవారి పాదాలు అలిపిరి హథిరాం సమాధి ఆంజనేయ స్వామి మొదలైన దేవస్థానంలో దర్శనం చేసుకుని విజయవంతం చేసుకున్న దంపతులు జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్ కేతావత్ మాధవి సందీప్ కుమార్ లకావత్ సుమన్ జీవన శ్రీ సెహ్వాగ్ నియా శ్రీ దివిన్ తిరుమల తిరుపతిలో దర్శనం పూర్తి చేసుకున్నారు

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో మరోసారి హరీష్ రావు భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28 ఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను కలిశారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసుల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కమిషన్ నోటీసులు, విచారణ సంబంధిత అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇక కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావాలా లేదా అన్న అంశంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు. కాంగ్రెస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకే విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. ఇప్పటికే న్యాయ నిపుణులతో కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. నేరుగా విచారణకు హాజరుకావాలా? లేదా వర్చువల్‌గా హాజరుకావాలా అనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. కాగా ఇప్పటికే కేసీఆర్ విచారణకు హాజరవుతారనే ప్రచారం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రతి ఏటా రాష్ట్ర వేడుకగా ఎన్టీఆర్ జయంతి!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28

రాష్ట్రంలో ప్రతి ఏటా మే 28న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ప్రతి ఏడాది రాష్ట్ర వేదికగా నిర్వహించుకోవాలని, కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పై తిరుగులేని ముద్ర వేషాలని ప్రభుత్వం పేర్కొంది. ఆయన తెలుగువారి ఆత్మగౌరవానికి చిన్నంగా నిలిచారని ప్రజలకు, సీని, రాజకీయ,రంగానికి ఎంతో మేలు చేశారని తెలిపింది. దివంగత స్వర్గీయ నంద మూరి తారక రామారా వు,102వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ కల్యాణ్ రామ్, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. కాగా ఎన్టీఆర్‌కు నివాళుల ర్పించేందుకు ప్రముఖులు వస్తున్న సందర్భంగా ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా బుధవారం ఎన్టీ రామారావు,జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించా లని ఏపీ ప్రభుత్వ ఉత్తర్వు లు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జీవోఎంఎస్ నెంబర్ 54ను జారీ చేశారు. ఎన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై తిరుగులేని ముద్రవేశారని ప్రభుత్వం పేర్కొంది. ఆయన తెలుగువారి ఆత్మ గౌరవానికి చిహ్నంగా నిలిచారని, ప్రజలకు, సినీ, రాజకీయ రంగాలకు ఎంతో సేవ చేశారని పేర్కొంది. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం మే 28వ తేదీన ఎన్టీఆర్ జయంతిని 'రాష్ట్ర స్థాయి వేడుకగా' జరుపుకోవాలని ప్రభుత్వం ఆదేశిస్తూ ఈ మేరకు జీవో జారీ చేసింది. కాగా సైనికుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ గతంలో చేసిన ఓ మంచి పనిని సమాజానికి గుర్తు చేసు కుంది. 1965 పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలో మన సైనికుల సంక్షేమం కోసం తనవంతు బాధ్యత నెరవేర్చేందుకు నడుం బిగించిన ఎన్టీఆర్ జనాల్లోకి వెళ్లారు. విరాళాలు సేకరించి జాతీయ రక్షణ నిధికి అందించారు. అలాగే ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమను పట్టి కుదిపేస్తున్న థియేటర్ల వ్యవహారం కాస్తా రచ్చకెక్కిన విషయం చూస్తున్నాం. కానీ తన నాయకత్వ ప్రతిభతో ఒకప్పుడు ఇండస్ట్రీని ఏకతాటిపై నడిపించారు. పరిశ్రమకు ఏ ఇబ్బంది వచ్చినా పెద్దదిక్కుగా ఉండి పరిష్కరించడంలో ముందుండేవారు. కానీ, ఇప్పుడు ఆ నాటి ఎన్టీఆర్ స్ఫూర్తి ఏదీ.. ఓటీటీ ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం లేదనేది చాలాకాలంగా వినిపిస్తోంది. దీనివల్ల సింగిల్ స్క్రీన్ల నిర్వహణ భారంగా మారి పెద్ద సంఖ్యలో థియేటర్లు మూతపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు కూడా అన్న ఎన్టీఆర్‌నే పరిశ్రమ గుర్తుచేసుకుంటోంది.

# జగిత్యాలలో రిమాండ్ ఖైదీ పరార్



కరీంనగర్, నివాస్ న్యూస్ మే 27

పెగడపెల్లి మండలం లింగాపూర్ కు చెందిన జున్ను ప్రసాద్ ను రిమాండ్ చేసే క్రమంలో పరారీ.. గల్ఫ్ ఏజెంట్ గా మోసాలకు పాల్పడుతున్న ప్రసాద్ పై ఇప్పటికే పీటీ వారెంట్ జారీ చేసిన పోలీసులు మరో కేసులో రిమాండ్ చేసే క్రమంలో ప్రసాద్ పరారీ.

# నేడు మీనాక్షి నటరాజన్‌ను కలవనున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28

మాదిగలకు కేబినెట్‌లో చోటు కల్పించాలని డిమాండ్ నిన్న మాదిగ సామాజికవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ మాల వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు బెర్త్ ఖాయమవుతుందని ప్రచార ఈ క్రమంలో అప్రమత్తమైన మాదిగ ఎమ్మెల్యేలు సంఖ్యా బలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి.

# మళ్లీ ఫార్ములా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు!




హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 28

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరోసారి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో 28వ తేదీన తమ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో ఆదేశించారు. గతంలో ఓ సారి ఏసీబీ ఈ కేసు అంశంలో ప్రశ్నించింది. అప్పట్లోనే మరోసారి పిలుస్తారని ప్రచారం జరిగింది కానీ ఎలాంటి నోటీసులు రాలేదు. కానీ హఠాత్తుగా ఇప్పుడు మరోసారి నోటీసులు జారీ చేసింది. పెద్దగా సమయం కూడా ఇవ్వకుండా.. రెండు రోజుల్లోనే తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించడం హాట్ టాపిక్ గా మారింది నిజానికి ఈ కేసులో కేటీఆర్ ను ఎప్పుడో అరెస్టు చేస్తారని అనుకున్నారు. కేటీఆర్ కూడా మెంటల్‌గా ప్రిపేరయ్యారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఆయన ఇంటికి వస్తున్నారని క్యాడర్ ను కూడా సమీకరించారు. కానీ అరెస్టులు జరగలేదు. ఆ కేసు సైలెంట్ అయిపోయింది. అదో లొట్టపీసు కేసు అని కేటీఆర్ ఎగతాళి చేసేవారు. ఇప్పుడు ఆ కేసులో మరోసారి కదలిక ప్రారంభమయింది. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడానికి గవర్నర్ అనుమతి కూడా లభించింది ఎన్నికలకు ముందు ఫార్ములా ఈ రేసు కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండా యాభై కోట్లు బదిలీ చేశారు. అది నిబంధనలకు విరుద్ధమని కేసు నమోదు అయింది. తాము డబ్బులు పంపామని కేటీఆర్ అంటున్నారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా పంపడం నేరమని కేసులు పెట్టారు. ఈ కేసులో కేటీఆర్ ను అరెస్టు చేయడానికి అవకాశం ఉంది. కానీ వేడి పూర్తిగా తగ్గిపోయిన తర్వాత ఇప్పుడు హఠాత్తుగా నోటీసులు జారీ చేసి ఏసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# రాజ్యసభకు హీరో కమల్ హాసన్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28

మక్కల్ నీది మయ్యం (ఎం ఎన్ ఎం) పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. ఈ విషయాన్ని డీఎంకే–ఎంఎన్ఎం ఖరారు చేశాయి.

ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి.

# ఏపీలో ఒక రోజు ముందుగానే పింఛన్ అందజే




అమరావతి నివాస్ న్యూస్ మే 28

ఏపీ రాష్ట్రంలో పింఛన్ తీసుకునే వారికి శుభవార్త. ఎన్టీఆర్ భరోసా పింఛన్ను ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఇవ్వనుంది. జూన్ 1న ఆదివారం కావడంతో మే 31న ఉ.7 గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారు. స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా 89,788 మందికి రూ.4 వేల చొప్పున పింఛన్ అందజేయనున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై నెలకు రూ.35.91 కోట్ల అదనపు భారం పడనుంది.

## తెనాలి యువకులపై పలు కేసులు : ఎస్పి

గుంటూరు జిల్లా ప్రతినిధి : తెనాలిలో నెల రోజులక్రితం ముగ్గురు యువకులను పోలీసులు కొట్టిన ఘటనపై విచారణ జరుగుతోందని ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటన గత నెలలో జరిగినట్లుగా తమ దృష్టికి వచ్చిందని, విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై గంజాయి మత్తులో దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందిందని పేర్కొన్నారు. ఇది ఆమోదయోగ్యమైంది కాదని అందరూ ఖండించాలని పేర్కొన్నారు. జరిగిన సంఘటన గురించి ప్రాథమికంగా విచారించగా వేము నవీన్, చేబ్రోలు జాన్ విక్టర్, డి.రాకేష్, షేక్ కరీముల్లా అనే నలుగురు యువకులు తెనాలి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐతా నగర్‌లో గంజాయి సేవిస్తూ దానికి బానిసలుగా మారి సామాన్య ప్రజలపై తరచూ దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కన్నా చిరంజీవి అనే కానిస్టేబుల్ ఇంటికి వెళ్లే సమయంలో అతనినీ అడ్డగించి అప్పటికే గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు అతనిపై అకస్మాత్తుగా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసినట్టు ఎస్పి పేర్కొన్నారు. ఈ ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసి ముగ్గుర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

# సినిమా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలిడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!

## సినిమా థియేటర్లో తనిఖీలు చేపట్టిన అధికారులు




అమరావతి నివాస్ న్యూస్ మే 28

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికార యంత్రంలో కదలిక వచ్చింది ఆర్డిఓ, ఎమ్మార్వో సోదాలు అగ్నిమాపక సిబ్బంది కాకినాడ సినిమా రోడ్డులో చాణిక్య, చంద్ర గుప్తా, థియేటర్లలో మంగళవారం రాత్రి తనిఖీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సినిమా హాల్లో నిర్వహణ ను పకడ్బందీగా చేపట్టి ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు థియేటర్లలో సినిమా టికెట్ల రేట్ల కన్నా.. తినుబండారాలు, పాప్ కార్న్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్న విమర్శల నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళ వారం కీలక ఆదేశాలు జారీ చేశారు. సినిమా హాళ్ల నిర్వహణపై డిప్యూటీ సీఎం కార్యాల యం మంగళవారం కీలక ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. థియేటర్లలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు. కాకినాడ జిల్లాలో స్థానిక ఆర్డీవో, ఎమ్మార్వోలు.. పోలీ సులు, ఫైర్ డిపార్టుమెంట్ సిబ్బందితో కలిసి థియే టర్లలో సోదాలు నిర్వహిం చారు. కాకినాడ సినిమా రోడ్డులోని చాణక్య, చంద్రగుప్త సిని మా థియేటర్లలో సోదాలు నిర్వహించారు. థియేటర్ల లో తినుబండారాల నాణ్యత, రేట్లు తదితర అంశాలను పరిశీలించారు. మరోవైపు సినిమా హాళ్ల నిర్వహణపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళ వారం కీలక ఆదేశాలు జారీ చేశారు. థియేటర్లలో ఆహార పానీ యాల నాణ్యత, ధరలపై నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. సినిమా హాళ్ల నిర్వహ ణను పకడ్బందీగా చేపట్టా లని.. మెరుగైన సేవలు అందించేలా, సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. టికెట్ ధర కంటే సినిమా థియేటర్లలో పాప్ కార్న్ వంటి తినుబండారాలు, శీతల పానీయాలు, వాటర్ బాటిళ్ల ధరలు ఎక్కువగా ఉన్నాయనే విషయం గురించి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో థియేటర్లలో తినుబండారాలు, కూల్ డ్రింక్స్, పాప్ కార్న్ వంటి పదార్థాల ధరలు ఎంత ఉన్నాయి.. థియేటర్లలో ఎంతకు విక్రయిస్తున్నారు.. నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయనే దానిపై అధికా రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని.. ధరల నియంత్రణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ అధికారు లను ఆదేశించారు. రాష్ట్రంలోని మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్ థియేటర్లలో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలో గుత్తాధిపత్యం సాగుతోంద నే విమర్శలపై పవన్ కళ్యాణ్ స్పందించారు. దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను ఆదేశించారు.

# జూన్ 2న ఎం ఎల్ సి కవిత కొత్త పార్టీ పెట్టొచ్చు ఎంపీ రఘునందన్ రావు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28

ఏపీలో షర్మిలక్కచేసినట్లు తెలంగాణలో పాదయాత్ర చేద్దామని కొత్త పార్టీ పెట్టు కుందామని కల్వకుంట్ల కవిత నిర్ణయం తీసుకున్న ట్లు కనబడుతుంది బహుశా జూన్ 2న ఆమె కొత్త పార్టీ పెట్టొచ్చు అని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. మంగళ వారం మెదక్ జిల్లా తూ ప్రాన్ మండలం వెంకటాయపల్లి లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తండ్రీ కూతురు, అన్నా చెల్లెల కొట్లాట ఏమైందో ఏమో గాని ఏపీలో జరిగిందే ఈ రాష్ట్రంలో కూడా గదే జరుగుతుందని, ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. తనపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, కుట్రలు పన్నుతున్నారని ఆమె ఆరోపించారు. సమయం వచ్చినప్పుడు అన్ని విష యాలు బయట పెడతానని అన్నారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. 47 నియోజక వర్గాల్లో పర్యటనలు పూర్తి చేశానని.. ప్రజల నుంచి వచ్చిన అభిప్రా యాలను మాత్రమే తాను చెబుతు న్నానని, పరిస్థితుల ఆధారంగానే సామాజిక తెలంగాణ అంశాన్ని ప్రస్తావించానని అన్నారు. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతున్న సమయంలో తనపై దుష్ప్రచారం చేయడం సరికాదని ఆమె అన్నారు.నన్ను రెచ్చ గొట్టకండి. ఆర్నెళ్లు జైల్లో ఉన్నది చాలదా? ఇంకా నన్ను కష్టపెడతారా?' అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తనను రెచ్చగొడితే మరింత గట్టిగా స్పందిస్తానని, హెచ్చ రించారు. తనపై జరుగు తున్న దుష్ప్ర చారంపై పార్టీ స్పందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మేడే కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ.. భౌగోళిక తెలంగాణ సాధించినా.. సామాజిక తెలంగాణ ఇంకా సాధించలేకపోయామని వ్యాఖ్యానించారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన న్యాయం, అవకాశాలు ఇంకా అంద డం లేదని అన్నారు. సామాజిక అసమానతలు, వివక్ష ఇంకా కొనసాగుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక తెలంగాణ సాధన కోసం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కామెంట్స్ రాజకీయంగా బీఆర్ఎస్‌పై విమర్శలకు దారితీసింది. పదేళ్లు అధికా రంలో ఉన్న బీఆర్ఎస్ పాలనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. దీంతో కవిత సొంత పార్టీ పాలనను విమర్శిస్తున్నా రనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే తన వ్యాఖ్యలను వక్రీకరించారని కవిత వెల్ల డించారు. పార్టీ బలోపేతం కోసమే తాను పనిచేస్తున్నా నని.. ప్రజల అభిప్రాయాల ను మాత్రమే వెల్లడించానని స్పష్టం చేశారు. తాజాగా కవిత తనను రెచ్చగొట్టవ ద్దని చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో అంతర్గతంగా ఏం జరుగు తోందనే చర్చకు దారి తీశాయి. ఆమె చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ పరిణామాలతో బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుందోననే చర్చ జోరందుకుంది.

# పిల్లలు పుట్టడం లేదని కోడలిని చంపేశారు రాళ్లతో దాడి చేసిన అత్త, గొంతునులిమిన మామ!



కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28

కర్ణాటకలోని బెళగావి జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పిల్లలు పుట్టడం లేదని తమ కోడలిని అత్తమామలే హత్య చేయడం సంచలనంగా మారింది. అందులోనూ ఈ మర్డర్‌ను కట్టుకున్న భర్తే ప్లాన్ చేయడం మరింత హాట్ టాపిక్ అయింది. హత్య చేసిన తర్వాత దానిని రోడ్ యాక్సిడెంట్‌గా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. కానీ పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో నేరాన్ని అంగీకరించారు. పూర్తి వివరాల్లోకి వెళితే

పిల్లలు పుట్టడం లేదని చంపేశారు

మహారాష్ట్రలోని సతారాలో సంతోష్ మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి విజయపుర జిల్లాలోని చడచన్‌కు చెందిన రేణుకతో 2020లో వివాహం జరిగింది. ఇరు కుటుంబాలు ఆర్థికంగా స్థిరమైనవి. అయితే మ్యారేజ్ అయిన తర్వాత నుంచే వివిదాలు, సమస్యలు మొదలయ్యాయి. దీంతో భార్య భర్తలు కొన్ని ఏళ్లుగా విడివిడిగా జీవిస్తున్నారు. రేణుక ఆరోగ్య సమస్యలు, గర్భం దాల్చకపోవడంతో ఇరు ఫ్యామిలీల మధ్య వివాదాలు మరింత రేగాయి. దీంతో రేణుకను హత్య చేసేందుకు అత్తమామలు జయశ్రీ, కామన్న, కొడుకు సంతోష్ ప్లాన్ వేశారు. దాని ప్రకారమే.. మే 18న అత్త జయశ్రీ, మామ కామన్న కోడలు రేణుకను రాత్రిపూట గుడికి తీసుకెళ్లారు. అనంతరం తిరిగి ఇంటికి వచ్చే సమయంలో హత్య చేశారు. బైక్‌పై వెళ్తున్న సమయంలో అత్త జయశ్రీ.. రేణుకను కిందికి తోసేసింది. ఆపై పక్కనే ఉన్న రాళ్లతో దాడి చేసింది. మామ కామన్న సైతం రేణుక గొంతు నులిమి చంపేశాడు. దీనిని ప్రమాదంగా చిత్రీకరించాలని.. బైక్ టైర్‌లో రేణుక చీరను పెట్టి కొంత దూరం ఈడ్చుకెళ్లారు. అయితే ఈ ఘటన పోలీసుల వరకు వెళ్లడంతో వారు తమదైన శైలిలో విచారించారు. కేవలం రేణుకకు మాత్రమే గాయాలు ఉండటం.. మిగిలిన ఇద్దరికి గాయాలు లేకపోవడంతో అనుమానం వచ్చి విచారించారు. ఈ విచారణలో అత్తా మామ హత్య చేసినట్లు అంగీకరించారు. అలాగే తమ కుమారుడు సంతోష్.. రేణుకను చంపడానికి తమను ప్రేరేపించాడని తెలిపారు. దీంతో ముగ్గురుని హిండల్గా జైల్లో వేశారు. అయితే ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. రేణుకతో విడిగా ఉన్నపుడే సంతోష్ మరో వివాహం చేసుకున్నాడు. రెండో భార్య గర్భం దాల్చడంతో హత్యకు చివరి కారణం కావచ్చని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. రేణుకకు పిల్లలు లేకపోవడం కారణాల వల్ల చాలా కాలంగా వేధింపులకు గురవుతోందని పోలీసులు తెలిపారు.

## శక్తి వాట్సాప్ నంబర్ ఆవిష్కరించిన డిజిపి

మంగళగిరి : మహిళలు, పిల్లల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) హరీష్ కుమార్ గుప్తా మంగళవారం మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ను విడుదల చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం డిజిపి, మహిళా, పిల్లల భద్రతా విభాగం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి) బి.రాజ కుమారి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీదేవిరావుతో కలిసి మొబైల్ నంబర్‌ను ఆవిష్కరించారు. పోలీసుల సహాయం అవసరమైన మహిళలు, పిల్లలు ఇబ్బందుల్లో ఉంటే శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 కు కాల్ చేయవచ్చని గుప్తా అన్నారు

# చిన్నారి పుట్టినరోజు శుభాకాంక్షలు..!




హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ మే 28:

బాపు బొమ్మలకే నీవు శ్వాసవే,
రంగుల కలలకు నీవే జ్యోతిస్వరూపవే.
పూవుల తోటలో మెరిపే నీలాగు,
పరిశుద్ధ ప్రేమకు నీవే మధురమయ రూపు.
బుడిబుడి అడుగుల్లో తాళాల సాంగతి,
నీ చిరునవ్వు తాకితే కరిగిపోతుంది బాధగతి.
కన్నుల కింద వెలసే ముత్యాల మంత్రం,
నీ కలల లోకమే ఒక అద్భుత చిత్రరూపం.
ఇల్లు నిండా నీవే వెలుగు దీపం,
నీ అల్లరిలో మెరుస్తున్నాయి ఆనందాల విహారకంపనం.
తల్లి తండ్రులకు నీవే బ్రహ్మానందం,
నీ ప్రేమే వారికి జీవనందానికి చలనశక్తి కదం.
గొలుసు ముత్యాల మాదిరి నీ మాటలు,
మౌనానికే మధురమైన అర్థాలొలికే ఊహలు.
నీ అడుగుల్లో వినిపించే శుభ సంకేతం,
నీ చూపుల్లో వెలిసే జీవన దీప్తి తేజం.
తెలుగు తల్లికి నీవే బంగారు బొమ్మవు,
సాహిత్య సరస్వతికి నీవే కీర్తి కలసిన కొమ్మవు.
నీ రూపం కవిత్వం అనే చిత్రమై నిలిచినది,
ప్రపంచాన్ని సైతం ప్రేమగా పలికినది.
చిన్నదానివే గాక నీ చిరునవ్వే ఆశీర్వాదం,
నీ హాస్యంలోనే మెరిసే దేవతల స్వాగతం.
నీ పుట్టిన రోజు కేవలం ఓ వేడుక కాదు,
జీవితానికి ఆనందాన్ని పంచే అపూర్వపు సందడి ఇది!
చిన్నారి ముద్దుల పాపకు జన్మదిన శుభాకాంక్షలు
నీ ప్రాణ సౌందర్యానికి కవితే ఆహుతి
ప్రతి చూపులో నీ రూపమే ముద్దుగా మెరిసిపోయే దీపావళి!

# పాకా సత్యనారాయణ విజయసాయి రెడ్డి స్థానంలో రాజ్యసభ ఎంపీగా 'పాక వెంకట సత్యనారాయణ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28

రాజ్యసభ సభ్యుడిగా పాక వెంకట సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్నం సత్యనారాయణ చేత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్, ఎంపీ లక్ష్మణ్, ఏపీ మంత్రి సత్య కుమార్ హాజరయ్యారు. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీ స్థానానికి పాక సత్యనారాయణ అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఏపీ నుంచి బీజేపీ ఎంపీగా పాక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2028 వరకు సత్యనారాయణ పదవిలో కొనసాగనున్నారు. ఇక. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కూటమి ప్రభుత్వం పాక సత్యనారాయణను నామినేట్ చేసింది. 2025, మే 6న ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్రమంలోఈరోజు రాజ్యసభ సభ్యుడిగా పాకసత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.

# టిడిపి 2025 మహానాడు వేదికగా కోవర్టులకు బాబు ఘాటు వార్నింగ్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28

'నేరస్థులూ ఖబడ్దార్.. నా దగ్గర మీ ఆటలు సాగనివ్వను ' అంటూ మహానాడు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రెండో రోజు మహానాడు ప్రారంభమవగా.. సీఎం మాట్లాడుతూ.. నేరస్థులకు అల్టిమేటం జారీ చేశారు. కొంతమంది టీడీపీలో ఉండి కోవర్టులుగా పని చేస్తున్నారని.. వారి ప్రోత్సాహంతో ఇష్టానుసారంగా హత్యా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మన వేలుతో మన కన్ను పొడిచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీడీపీ వారు సొంత పార్టీ వారినే చంపుకుంటారంటూ పార్టీకి చెడ్డపేరు తెచ్చి.. సులభంగా వారి టార్గెట్‌లను హత్య చేస్తున్నారని కోవర్టులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది నేరస్థులు చేసే కనికట్టు మాయ అని అన్నారు. ఇలాంటి తప్పుడు పనులు ఎవరు చేసినా.. ఏ కార్యకర్తను కూడా ఉపేక్షించబోనని స్పష్టం చేశారు. కోవర్టులను టీడీపీలోకి పంపించి.. ఆ కోవర్టుల ద్వారా మీ అజెండా నెరవేర్చుకోవడం సాధ్యం కాదన్నారు. ఇప్పుడు తాను ఎవరినీ నమ్మడం లేదన్నారు. వలస పక్షులు వస్తుంటాయ్.. వెళుతూ ఉంటాయని కానీ నిజమైన కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారని అన్నారు. పార్టీ బలోపేతం కావాలని.. అదే సమయంలో కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఇంకా పకడ్బంధీగా కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం-చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలి 10 రోజుల్లో కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం 3 వేల మందికి ఉపాధి లభిస్తుంది-చంద్రబాబు లేపాక్షి ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌కు అనువైన ప్రాంతం ఇదే విషయమై కేంద్రంతో చర్చించా-చంద్రబాబు బెంగళూరులో ఉండే హెచ్ ఏ ఎల్ను అనంతపురానికి తరలించాలని.. కేంద్రాన్ని కోరుతున్నట్టు కర్నాటక నేతలు అంటున్నారు నేనెప్పుడూ అలాంటి పనులు చేయను-చంద్రబాబు ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులను.. తరలించుకుపోవాలని నేను అనుకోను-చంద్రబాబ గండికోటను టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం 100 అడుగుల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం పెడతాం-సీఎం

# తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28

ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభం అయిన ఆయన ప్రయాణం ఒక మహాశక్తిగా మారింది. సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే జోలె పట్టి ఆదర్శంగా నిలిచారు. ప్రజా నాయకుడిగా పేద ప్రజల ఆకలి తీర్చి సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేశారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని నిత్య శ్వాసగా చేసుకొని ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారు. ఆయన ప్రతి అడుగు నేటి తరానికి మార్గదర్శి. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను మంత్రి నారా లోకేష్

# ఏపీ వ్యాప్తంగా సినిమా థియేటర్లలో తనిఖీలు



తిరుపతి/విజయవాడ నివాస్ న్యూస్ మే 28 తిరుపతి, విజయవాడ, విశాఖలో థియేటర్లలో అధికారుల తనిఖీలు మల్టీప్లెక్స్ సినిమా హాళ్లలో వాటర్ బాటిల్ రూ.40, పాప్ కార్న్ ఫ్యామిలీ ప్యాక్ రూ.750 వంటి ధరలు చూసి అవాక్కయిన అధికారులు వాటర్ బాటిల్ రూ.20, పాప్ కార్న్ ప్యాక్ రూ.15, కూల్ డ్రింక్ రూ.20 మించి అమ్మకూడదు , ఎం.ఆర్.పి రేట్లకు మాత్రమే అమ్మాలి అంటున్న అధికారులు.

# మహానాడులో చంద్రబాబుకు 'యువగళం' కాఫీ టేబుల్ బుక్ అందజేసిన లోకేశ్

రెండో రోజు కొనసాగిన టీడీపీ మహానాడు-2025
చంద్రబాబుకు యువగళం కాఫీ టేబుల్ బుక్ బహూకరించిన లోకేశ్
ఈ పుస్తకంలోని కథనాలు గత స్మృతులను, బాధ్యతను గుర్తు చేస్తున్నాయన్న మంత్రి
తన యాత్రకు మద్దతిచ్చిన ప్రజలకు, టీడీపీ శ్రేణులకు లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు
చంద్రబాబే తనకు స్ఫూర్తి అని పునరుద్ఘాటించిన నారా లోకేశ్





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఇవాళ మహానాడు 2025 ప్రాంగణంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'యువగళం' పాదయాత్ర కాఫీ టేబుల్ బుక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల ఆదరాభిమానాలను గుర్తుచేసుకున్నారు. ఈ పుస్తకాన్ని తనకు స్ఫూర్తిప్రదాత అయిన చంద్రబాబుకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని లోకేశ్ తెలిపారు. పుస్తకంలోని అనేక కథనాలు, చిత్రాలు తనకు గత జ్ఞాపకాలను గుర్తుకు తెస్తున్నాయని, అదే సమయంలో తనపై ఉంచిన అపారమైన బాధ్యతను కూడా స్ఫురణకు తెస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర ఆసాంతం తనకు అండగా నిలిచి, నాపై ప్రేమ, ఆప్యాయతలను కురిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నారా లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మహానాడు వంటి కీలకమైన సందర్భంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం, తొలి ప్రతిని చంద్రబాబుకు అందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.

# ఆర్ టి సి 30 36 పోస్టుల భర్తీకి సర్కార్ అనుమతించింది



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28 ఆర్టీసీలో 3036 పోస్టుల భర్తీకి సర్కారు అనుమతినిచ్చింది. అయితే.. సాంకేతిక కారణాలతో రిక్రూట్‌మెంట్‌లో జాప్యం నెలకొంటోంది. నియామకాలు కచ్చితంగా జరుగుతాయి. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదు" అని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఉద్యోగుల సంక్షేమ మండలి(ఈడబ్ల్యూబీ) సభ్యులతో యాజమాన్యం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సజ్జనార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి వెల్ఫేర్ బోర్డు సభ్యుల సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు ఉద్దేశపూర్వకంగా.. తమ మనుగడ కోసం రెచ్చగొట్టేవిధంగా మాట్లాడుతున్నారని.. ఉద్యోగులు ఈ విషయాన్ని గ్రహించి, ఎంతో ఓపికగా ఉన్నారని చెప్పారు.

# జూన్ 21న విశాఖ ప్రధాని మోదీ



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 28 అంతర్జాతీయ యోగాడే నిర్వహణ కోసం అధికారులకు బాధ్యతలు నోడల్ అధికారిగా సీనియర్ ఐఏఎస్ కృష్ణబాబు ముఖేష్ కుమార్ మీనాకు ప్రధాని ప్రొటోకాల్ బాధ్యతలు.. పోలీస్ నోడల్ అధికారిగా విశాఖ సీపీ బాగ్చి. జూన్ 21న విశాఖలో అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం. యోగా డేకు హాజరుకానున్న ప్రధాని మోదీ..

# కీలక నిర్ణయాలు తీసుకున్న కేబినెట్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 28 కేంద్ర కేబినెట్ బుధవారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఖరీఫ్ పంటలకు రూ.2లక్షల కోట్లకు పైగా ఎంఎస్‌పీని ప్రకటించింది. ఈ ఏడాది 8 రోజులు ముందుగానే రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేశించాయి. అలాగే ఈ సంవత్సరం విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందుగానే సమాచారం అందించింది. ఈ నేపథ్యంలో అన్నదాతలకు మేలు చేకూర్చేలా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ పంటకు మద్దతు ధర కోసం రూ.2,07,000 కోట్ల రూపాయలు కేటాయించింది. అలాగే రైతు సంక్షేమం కోసం ఇంట్రెస్ట్ సబ్వేషన్స్ స్కీమ్ కూడా ప్రకటించింది. ఇక బద్వేలు- నెల్లూరు హైవే 4 లైన్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే వార్ధా బల్లార్ష హైవే 4 లైన్ల నిర్మాణం, రత్లాం నాగాడా హైవే నాలుగు లైన్ల నిర్మాణానికి కేంద్రం శ్రీకారం చుట్టింది.

# రేషన్ షాపులపై ఫిర్యాదులు వస్తే చర్యలు

సంతనూతలపాడు : రేషన్ షాపులకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి హెచ్చరించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం లో మంగళవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను రద్దు చేసినట్లు తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి సంబంధిత ప్రాంతాల్లో రేషన్ డీలర్లు విధిగా షాపులను ప్రారంభించాలని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు విధిగా షాపులను తెరవాలన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంకి విసిని నియమించాలి

## -డిసిసి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్





రాజమహేంద్రవరం జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో వెంటనే అడ్మిషన్లు ప్రారంభించాలని, అవసరమైన అధికారులు, అధ్యాకులు, సిబ్బందిని నియమించి కార్యకలాపాలు చేపట్టేలా కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేసారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న డిసిసి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ విధంగాన్కైనా పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఇక్కడకు వచ్చింది కాబట్టి వెంటనే కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వెంటనే ఉప కులపతి, రిజిస్ట్రార్, అవసరమైన సిబ్బందిని నియమించడంతో పాటు ఈ విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమవుతున్న నేపథ్యంలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జగన్ సిఎంగా ఉండగా రాజమహేంద్రవరంలోని తెలుగు విశ్వవిద్యాలయ నన్నయ ప్రాంగణ పీఠాన్ని తిరుపతికి తరలిస్తుంటే తాను ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి వద్దకు వెళ్లి హెచ్చరించబట్టే ఇక్కడ నుంచి తరలిపోలేదన్నారు. అప్పుడు కందుల దుర్గేష్, ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చియ్య చౌదరి ఎక్కడున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న యూనివర్సిటీకి పూర్తిస్తాయిలో ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని, 30 కోర్సులకు అడ్మిషన్లు స్వీకరించాలని విజ్ఞప్తి చేసారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా విడిపోవడం 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధాని కాలపరిమితి పూర్తి కావడంతో అక్కడ ఆంధ్రా విద్యార్థులకు ఈ ఏడాది నుంచి యూనివర్సిటీలో అడ్మిషన్లు ఇవ్వడం మానేసారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఓ.ఎన్.డి.గా ఉన్న నిరీక్షణ బాబు ఒక ఫైల్ సిద్ధం చేయడంతో కూటమి ప్రభుత్వం యూనివర్సిటీని ఇక్కడకు తరలించేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలపడం జరిగిందన్నారు. క్యాబినెట్లో మీటింగ్ లో ఆమోదం మాత్రమే తెలిపితే సరిపోదని దానికి తగ్గట్లుగా తెలుగు విశ్వవిద్యాలయానికి కావలసిన అనుమతులు అన్ని ఇచ్చి, పెద్ద ఎత్తున నిధులను విడుదల చేసినప్పుడే విశ్వవిద్యాలయం అభివృద్ధి చెంది నిలదొక్కుకుంటుందని అన్నారు.

భారతదేశ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ల పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, రాజమండ్రి సిటీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ తడాల కొండరాజు, అనపర్తి కోఆర్డినేటర్ కృష్ణ చైతన్య రెడ్డి, కొవ్వూరు కోఆర్డినేటర్ ఫసి ఉల్లా బేగ్, రాజానగరం కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడయార్, స్టేట్ ప్రచార కమిటీ డాక్టర్ వడయార్, కాకర్ల హరిబాబు, డిస్ట్రిక్ట్ ఎస్సీ సెల్ చైర్మన్ శాఖా పుల్లారావు కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర కృష్ణారావు, జిల్లా అధికార ప్రతినిధి అడుసుమిల్లి రమేష్, దేవరపల్లి మండల అధ్యక్షులు పాకా చిన్నబ్బాయి, జి. ఏసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటకలో దేశంలోనే తొలి హెలికాప్టర్ల తయారీ కేంద్రం




కర్ణాటక/నివాస్ న్యూస్ మే 28

కోలారు జిల్లా వేమగల్‌లో హెచ్-125 తేలికపాటి హెలికాప్టర్ల తయారీ కేంద్రం ఏర్పాటు ఎయిర్‌బస్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంయుక్త ప్రాజెక్ట్ తొలుత 10 యూనిట్లు.. ఆ తర్వాత 20 ఏళ్లలో క్రమంగా 500 యూనిట్ల వరకు హెలికాప్టర్ల తయారీ ఇలా తయారు చేసిన హెలికాప్టర్లను భారత ఆర్మీకి, ఇతర దేశాలకు సరఫం దేశంలోనే తొలిహెలికాప్టర్ల తయారీ కేంద్రం కర్ణాటకలో ఏర్పాటు కానుంది. యూరప్‌కు చెందిన వైమానిక ఉత్పత్తుల సంస్థ ఎయిర్‌బస్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టి ఏ ఎస్ ఎల్)లు సంయుక్తంగా కర్ణాటకలోని కోలారు జిల్లాలో హెచ్-125 తేలికపాటి హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాయి. కోలారులోని వేమగల్ పారిశ్రామిక వాడలో ఏర్పాటయ్యే ఈ కేంద్రంలో హెలికాప్టర్ల తయారీకి స్వదేశీ సాంకేతికతను ఉపయోగించనున్నారు. మొదట 10 యూనిట్లు, ఆ తర్వాత 20 ఏళ్లలో క్రమంగా 500 యూనిట్ల వరకు హెలికాప్టర్లు తయారవుతాయి. ఇలా తయారు చేసిన హెలికాప్టర్లను దేశీయ అవసరాలకు, భారతీయ సైన్యానికి, ఇతర దేశాలకు సరఫరా చేయనున్నారు. ఫ్రాన్స్, అమెరికా, బ్రెజిల్ తర్వాత హెచ్-125 హెలికాప్టర్ల తయారీ యూనిట్‌ను స్థాపిస్తున్న నాలుగో దేశంగా భారత్ అవతరించనుందని ఎకనామిక్ టైమ్స్ తెలిపింది. ఇది భారతదేశంలో మొట్టమొదటి ప్రైవేట్ నేతృత్వంలోని హెలికాప్టర్ తయారీ యూనిట్ అవుతుంది. అలాగే ఏరోస్పేస్ తయారీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం యొక్క మేక్ ఇన్ ఇండియా చొరవకు ప్రోత్సాహాన్ని అందించనుంది. దీంతో పాటు రెండు కంపెనీలు గుజరాత్‌లోని వడోదరలో సీ-295 విమానాల కోసం ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ ఈ ఎల్)ను ఏర్పాటు చేయాలనే ప్లాన్‌లో ఉన్నాయి. హెలికాప్టర్ల తయారీ కేంద్రానికి కర్ణాటకనే ఎందుకంటే? ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి అనేక ఇతర రాష్ట్రాల కంటే కర్ణాటకకు హెలికాప్టర్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రధాన కారణం అక్కడ బాగా స్థిరపడిన ఏరోస్పేస్ తయారీ పర్యావరణ వ్యవస్థ ఉండటమే. టాటా గ్రూప్ యాజమాన్యంలోని సంస్థ ఇటీవల కర్ణాటకలోని వేంగల్ పారిశ్రామిక ప్రాంతంలోహెలికాప్టర్ల తయారీ, నిర్వహణ, మరమ్మతు తదితర కార్యకలాపాల కోసం 7.40 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని సేకరించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇతర ఒప్పంద కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్స్ విండోను ఏర్పాటు చేసినట్లు భారీ పరిశ్రమల శాఖ ప్రకటించింది. అలాగే కర్ణాటక తన ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ ప్రకారం... 5 సంవత్సరాల కాలానికి మూలధన పెట్టుబడి, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ ఛార్జీలలో ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు వార్షిక టర్నోవర్‌లో 1% ఉత్పత్తి సంబంధిత ప్రోత్సాహకాలు వంటి సబ్సిడీలను అందించనుంది. భారతదేశంలో హెచ్-125 హెలికాప్టర్ల కోసం తుది అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయడానికి ఎయిర్‌బస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం మాకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఇండియాలో హెలికాప్టర్ తయారీ సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. మన దేశంలో పౌర విమానయాన వృద్ధికి తోడ్పడుతుంది" అని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈఓ, ఎండీ సుకరణ్ సింగ్ అన్నారు.

# వినాయక్ దామోదర్ సావర్కర్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు.



గుంటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరులోని శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం హిందూత్వ నాయకుడు వినాయక్ దామోదర్ సావర్కర్ 143వ జయంతి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహ రావు ఆయనకు నివాళులు అర్పించారు. కృతజ్ఞత గల దేశం ఆయన అజేయమైన ధైర్యం, పోరాట గాథను ఎప్పటికీ మరచిపోలేరని ఆయన అన్నారు. సావర్కర్‌ను "భారతమాతకు నిజమైన కుమారుడు" అని కూడా ఆయన అభివర్ణించారు. బ్రిటిష్ వలస పాలన నుండి వచ్చిన అత్యంత కఠినమైన హింస కూడా మాతృభూమి పట్ల ఆయన అంకిత భావాన్ని దెబ్బతీయలేదని, ఆయన త్యాగాలు, నిబద్ధత అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ఒక దీపస్తంభంగా పనిచేస్తాయని , భారతమాతకు నిజమైన కుమారుడు అయిన దామోదర సావర్కర్ కి భారతరత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహ రావు తెలిపారు. ఈకార్యక్రంలో రాష్ట్ర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం సమ్మర్ క్యాంపియన్ నిర్వహించిన "సిడిపిఓ"సుచిత్ర





రేపల్లె నివాస్ న్యూస్ ప్రతినిధి బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ నందు మంగళవారం రోజున "కిషోరి వికాసం" సమ్మర్ కాంపెయిన్ ను రేపల్లె గ్రామీణ ప్రాంతాలైన అన్ని గ్రామాలలో నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా సెషన్-8: సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ భద్రత మరియు సైబర్ నేరాల గురించి పరిచయం.వ్యక్తిగత సమాచారం రహస్యత శారీరక, మానసిక హాని నేర నివేదిక ఇవ్వడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి ఉన్నారు. కిషోరి బాలికలకు సైబర్ నేరాల లక్షణాలు వివరించటం జరిగింది ఉదాహరణ వ్యక్తిగత సమాచారం పంచుకోవడం వల్ల వచ్చే ప్రమాదాలు.చెడు భద్రత అనుభవాల గురించి చర్చించి ఆన్‌లైన్ మీటింగ్స్, వీడియో కాల్స్ గందరగోళ అనుభవాలను పంచుకోవడం జరిగినది. మంగళవారం రోజున నగరం మండలం పరిశవారిపాలెం అంగన్వాడీ కేంద్రం నందు సభ్యులందరూ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సిడిపిఓ,ఎం సుచిత్ర , ఏ,నాగలక్ష్మి,సూపర్ వైజర్,కిరణ్ షా మహిళసంరక్ష కార్యదర్శి. ఏ ఎన్ యమ్, రోజా, అంగన్వాడీ కార్యకర్తలు,ఆషా కార్యకర్తలు,అంగన్వాడీ సహాయకులు, కిషోరి బాలికలు, అంగన్వాడి బాల బాలికల తల్లులు తదితరులు పాల్గొన్నారు

# టెన్త్ ఫలితాల్లో ప్రతిభకనపర్చిన స్టూడెంట్స్ కు నగదును అందచేస్తున్న పాదర్ బాలస్వామి...

## ఉన్నత విద్యలో బాగా రాణించాలి... ఫాదర్ గోవిందు బాలస్వామి

రెంటచింతల నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రతి విద్యార్థి ఉన్నత విద్యనభ్యసించి సమాజంలో బాగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ గోవిందు బాలస్వామి కోరారు. బుధవారం పాఠశాలలో టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన డి. అనురాద కు రూ.10 వేలు రెండు మూడు ర్యాంకులు సాదించిన ఎస్.యుగందర్, ఎస్.హారికకు రూ.5 వేలు చొప్పున ఇచ్చారు. ఈ నగదును 1991-92 సంవత్సరంలో టెన్త్ చదివిన పాఠశాల -పూర్వ విద్యార్థులైన పెరుమాళ్ల లక్ష్మణరావు, గాదే నాగిరెడ్డి. సువర్ణ రాజులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దుర్గా ప్రసాద్, శౌరయ్య, వైఎంఆర్ ప్రతాపరెడ్డి, తుమ్మా రాజారెడ్డి ,గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గోవులను రక్షించడం ప్రేమించడం మానవుని నైతిక బాధ్యత

## 200 నీటి తొట్టెలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు






భీమవరం :నివాస్ న్యూస్ ప్రతినిధి :గోవులను రక్షించడం ప్రేమించడం మానవుని నైతిక బాధ్యత అని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నాచువారి సెంటర్ లో గో సంరక్షణ ఆధ్వర్యంలో మంగళవారం 200 నీటి తొట్టెలను ఉచితంగా ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. రోడ్లమీద తిరిగే ముగజీవుల కొరకు నీటి తొట్టెల పంపిణీ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. హిందూ సనాతన ధర్మంలో గోవులకు ప్రత్యేక స్థానం ఉందని, గోవుల తోపాటు మూగజీవాలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విశేషమని, ప్రజలు మన వంతుగా ఈ తొట్టెలలో నీటి నిల్వలు చేయాలని పిలుపునిచ్చారు. సుంకర దాసు మాట్లాడుతూ పట్టణంలో జంతు ప్రేమికులకు ఈ తోట్టెలను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డా ఎం గోవిందబాబు, కాగిత వెంకటరమణ, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, చెరుకువాడ రంగసాయి, అల్లు శ్రీనివాస్, నల్లం చిట్టిబాబు, కొప్పినిడి శ్రీనివాస్, మెంటే అమ్ములు, నరహరిశెట్టి రూపవాణి, నాచు శ్రీవల్లి, పి సుభద్రాదేవి, అశోక్ యాదవ్, మణి వెలమ, కళ్యాణ్ డిన్ను, రేవంత్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కారణజన్ముడు - మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్



పొన్నలూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి అన్న అనే పదానికి నిలువెత్తు రూపం స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అని మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు బుధవారం మండల కేంద్రమైన పొన్నలూరు నుండి తెలుగు తమ్ముళ్లు కడపకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగు ప్రజలను ఢిల్లీ పెద్దలు అవమాన పరిచిన సందర్భాలలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు ప్రజల మనోభావాలకు పెద్దపీట వేయటం, అలానే ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన తీరు తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో ఉత్తరంగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సత్తా చాటడంలో ముందు ఉండటం తెలుగు ప్రజల అదృష్టం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు కట్టుబడి ఉందని తెలుస్తుందన్నారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. యువతకు మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట గడ్డం మురళి, మండవ కృష్ణారావు, పల్లపోతు మాధవ, పల్లపోతు వెంకట్రావు, నరాల గంగయ్య, కాటేపల్లి గణేష్, మోతుకూరి మనోజ్ కుమార్, కొండపి నియోజకవర్గం టిడిపి మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి ఉన్నారు.

# పోలీసుల చేతిలో దారుణ హింసకు గురైన బాధితులకు సిపిఎం పరామర్శ

తెనాలి (గుంటూరు) నివాస్ న్యూస్ ప్రతినిధి కానిస్టేబుల్ పై దాడి ఘటనలో నిందితులపై టూ టౌన్ సిఐ రాముల నాయక్, త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు నడిరోడ్డుపై లాఠీలతో దాడి చేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ నేతృత్వంలో బృందం మంగళవారం పరామర్శించింది. ఐతానగర్‌కు చెందిన నిందితుల్లో ఒకరైన దోమ రాకేష్ నివాసానికి వెళ్లి అతని తండ్రి నవీన్ తో మాట్లాడారు. ఘటన వివరాలను తెలుసుకున్నారు. తమ కుమారుడితోపాటు మరో ఇద్దరు నిందితులను నడిరోడ్డుపై పోలీసులు దారుణంగా హింసించారని, దీనిపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నవీన్ సిపిఎం బృందంతో చెప్పారు.

# శక్తి వాట్సాప్ నంబర్ ఆవిష్కరించిన డిజిపి

మంగళగిరి : మహిళలు, పిల్లల రక్షణకోసంఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) హరీష్ కుమార్ గుప్తా మంగళవారం మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ను విడుదల చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం డిజిపి, మహిళా, పిల్లల భద్రతా విభాగం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి) బి.రాజ కుమారి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీదేవిరావుతో కలిసి మొబైల్ నంబర్‌ను ఆవిష్కరించారు. పోలీసుల సహాయం అవసరమైన మహిళలు,పిల్లలు ఇబ్బందుల్లో ఉంటే శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 కు కాల్ చేయవచ్చని గుప్తా అన్నారు. "మహిళలు SMS పంపవచ్చు, లేదావీడియో లేదా సాధారణకాల్ చేసిపోలీస్ కంట్రోల్ రూమ్(పిసిఆర్) కు తెలియజేయవచ్చు. శక్తి బృందం వెంటనేస్పందించి ఫిర్యాదుదారులను రక్షిస్తుంది"అని డిజిపి చెప్పారు. మహిళలు, పిల్లల భద్రత కోసం ఉద్దేశించిన శక్తి వాట్సాప్ నంబర్ 24 గంటలూ పని చేస్తుందని, మహిళలు తమ ఫోన్లలో ఈ నంబర్‌ను సేవ్ చేసుకోవాలని రాజ కుమారి కోరారు.

# నటరత్న నందమూరి తారక రామారావు జయంతివేడుక






అమలాపురం **నివాస్ న్యూస్ ప్రతినిధి**.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఎస్ కే బి ఆర్ కాలేజ్ ఎదురుగా టిడిపి కౌన్సిలర్ అబ్బిరెడ్డిచంటి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వర్గీయ నటరత్న నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగాచిత్రపటానికి పూలమాలలు వేసి సంఘ సభ్యులు చే ఘనంగా నివాళి అర్పించారు,ఈ సందర్భంగా ముఖ్య అతిథిఅబ్బిరెడ్డి చంటి మాట్లాడు రాజకీయ రంగంలో మంచి మార్పు తీసుకువచ్చిన ఎన్టీఆర్ అని పేదలపాటి పెన్నిధి రెండు రూపాయల కిలో బియ్యం ప్రవేశపెట్టిన నాయకుడైన మండలాల్లో మార్పును చేసి దేశంలోనే ఆదర్శవంతమైన రాజకీయ నాయకుడిగా పేరుగాంచిన వ్యక్తినిఅన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ సినీ రంగంలో మా కుటుంబం లేని మహారాజు తెలుగు కళామతల్లిముద్దుబిడ్డని రాముడిగా శ్రీకృష్ణుడిగా వీరబ్రహ్మేంద్రస్వామిగా నటన రూపానికి తెచ్చిన నటుడని ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక సంఘటిత శక్తి అని, కేంద్ర ప్రభుత్వము ప్రజాసేవకుడైన నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లిభీమశంకరం, యాలంగి రామకృష్ణ, రుద్రరాజురవి కుమార్, సిరంగు భాను, అబ్బిరెడ్డి నానాజీ, గోకవరపు వెంకటేశ్వరరావు, ఐవీ రామకృష్ణ, కోడూరి బాబూజీ, కమ్మ శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# తెనాలి యువకులపై పలు కేసులు : ఎస్పి

గుంటూరు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** తెనాలిలో నెల రోజులక్రితం ముగ్గురు యువకులను పోలీసులు కొట్టిన ఘటనపై విచారణ జరుగుతోందని ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటన గత నెలలో జరిగినట్లుగా తమ దృష్టికి వచ్చిందని, విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌పై గంజాయి మత్తులో దాడికి పాల్పడినట్టు ఫిర్యాదు అందిందని పేర్కొన్నారు. ఇది ఆమోదయోగ్యమైంది కాదని అందరూ ఖండించాలని పేర్కొన్నారు. జరిగిన సంఘటన గురించి ప్రాథమికంగా విచారించగా వేము నవీన్, చేబ్రోలు జాన్ విక్టర్, డి.రాకేష్, షేక్ కరీముల్లా అనే నలుగురు యువకులు తెనాలి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐతా నగర్‌లో గంజాయి సేవిస్తూ దానికి బానిసలుగా మారి సామాన్య ప్రజలపై తరచూ దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కన్నా చిరంజీవి



అనే కానిస్టేబుల్ ఇంటికి వెళ్లే సమయంలో అతనినీ అడ్డగించి అప్పటికే గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు అతనిపై అకస్మాత్తుగా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసినట్టు ఎస్పి పేర్కొన్నారు. ఈ ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసి ముగ్గుర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. వీరిపై అప్పటికే తెనాలి టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్స్ కూడా నమోదై ఉన్నాయని, వీరు గంజాయి, హత్యాయత్నం, దోపిడి, కొట్లాటలు, దొంగతనాలు, మహిళలపై దాడి చేయడం వంటి పలు కేసుల్లో నిందితులుగా ఉంటూ జైలు కూడా వెళ్లి వచ్చారని పేర్కొన్నారు. నవీన్‌పై 10 కేసులు, చేబ్రోలు జాన్ విక్టర్‌పై 10 కేసులు, దోమ రాకేష్‌పై 9 కేసులు, షేక్ కరీముల్లాపై ఒక కేసు ఉన్నట్టు ఎస్పి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





పొన్నూరు: **నివాస్ న్యూస్ ప్రతినిధి** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పొన్నూరు కు చెందిన పత్తెళ్ల శేషగిరిరావు గారి జ్ఞాపకార్థం నిడుబ్రోలు రైల్వే స్టేషన్ దగ్గర మరియు ఓవర్ బ్రిడ్జి కింద ఉంటున్న పేదవారికి పొన్నూరు లోని పలు ప్రదేశాలలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది సంస్థఅధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఆకలిని తీర్చడం గొప్ప మనసున్న సహాయం ఇలాంటిఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మనవళ్లు తన్నీరు రవీంద్రబాబు కోటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు చేసి తోటి వారికి సహాయం చేయగలరని కోరారు మేము చేసే కార్యక్రమాల్లో మీరు పాల్గొని మీ వంతు సహాయం అందిస్తారని భావిస్తున్నా ఈ కార్యక్రమంలో

సంస్థ సభ్యులు చిల్లా అనిల్ నాయుడు, పొన్నగంటి గోపి వేంపాటి అఖిల్ సాయి తొట్టెంపూడి శశాంక్ పసుపులేటి మణి వర్మ తిరుమల శెట్టి జాహ్నవి,మేఘనాథ్ తదితరులుతదితరులు పాల్గొన్నారుఅన్నదానం రక్తదానం చేయాలని అనుకున్న వాళ్ల సంప్రదించండి 8333089722

# పొలం అమ్మినా అప్పులు తీరక కౌలురైతు ఆత్మహత్య

పిడుగురాళ్ల: **నివాస్ న్యూస్ ప్రతినిధి** అప్పులు బాధ తాళలేక పురుగుమందు తాగి కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పిన్నెల్లి గ్రామానికి చెందిన కొనకంచి శ్రీనివాసరావు(45) తనకున్న ఉన్న ఎకరం పొలంతో పాటుగా మరో ఆరెకరాలు కౌలుకు తీసుకొని మిర్చి, పత్తి పంటలు సాగుచేస్తున్నారు. గతేడాది పంటలకు సరైన ధరలు రాకపోవంతో నష్టం రావడంతోపాటు రూ.20 లక్షల వరకు అప్పులయ్యాయి. వీటిని తీర్చడానికి తనకున్న ఎకరం పొలాన్ని అమ్ముకోగా వచ్చిన రూ.13 లక్షలతో కొంతమేర అప్పులు తీర్చాడు. అయినా ఇంకా అప్పులు మిగిలి ఉండడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన శ్రీనివాసరావు మంగళవారం తన పొలం సమీపంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాస్పత్రికి తరలిస్తామని పోలీసులు చెప్పారు.



# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు. ఈ థ్రిల్లర్ కాన్సెప్ట్ లో జాన్వీ ఎమోషనల్ పెర్ఫామెన్స్ తో కట్టి పడేసిందని క్రిటిక్స్ ప్రశంసించారు.

# ఆ రెండు విమర్శలకు ఊర్వశి గట్టి సమాధానం



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ ఏడాది ఆరంభం నుంచి దబిడి దిబిడి పాటతో తెగ వార్తల్లో నిలుస్తున్న ఈ అమ్మడు తాజాగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. అక్కడి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అంతే కాకుండా పలు ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉండగా కేన్స్ రెడ్ కార్పెట్‌పై నడిచే అవకాశం తనకు దక్కడం పట్ల ఊర్వశి రౌతేలా చాలా సంతోషంగా ఉంది. సోషల్ మీడియాలో ఈమె కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫోటోలు, వీడియోలు తెగ సందడి చేస్తున్నాయి. ఇదే సమయంలో ఈమె గురించి ట్రోల్స్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై ఊర్వశి రౌతేలా నడిచిన సందర్భంలో ధరించిన డ్రెస్ గతంలో ఐశ్వర్య రాయ్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న సమయంలో ధరించిన డ్రెస్‌ను పోలి ఉంది అంటూ పలువురు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ విషయంపై స్వయంగా ఊర్వశి స్పందించాల్సి వచ్చింది. అంతే కాకుండా ఊర్వశి రౌతేలా పొడవాటి డ్రెస్‌ను ధరించి వేదిక వద్ద ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చేందుకు చాలా సమయం తీసుకుంది. దాంతో మెట్ల వద్ద చాలా మంది అసౌకర్యంకు గురి అయ్యారు. ఆమె మెట్లకు అడ్డుగా ఉండటంతో పాటు, ఆమె డ్రెస్ పెద్దగా ఉండటం వల్ల ఇతర సెలబ్రిటీలు ఇబ్బంది పడ్డారు అంటూ నెటిజన్స్ అసహనం వ్యక్తం చేశారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. తాను ఎవరినో ఫాలో కాలేదు, నాకంటూ ప్రత్యేక శైలి ఉంది, నా స్టైల్‌లో నేను కేన్స్‌లో కనిపించాను. కొందరు కావాలని నా డ్రెస్‌ను, నా స్టైల్‌ను కాపీ అంటూ ప్రచారం చేయడం చూస్తూ ఉంటే ఆశ్చర్యంగా ఉందని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. నన్ను నకిలీ అంటూ ప్రచారం చేస్తున్న వారి గురించి తెలుసు. కానీ నేను ఎప్పుడూ నకిలీ కాదు, నేను ఒరిజినల్ అంటూ ఊర్వశి చెప్పుకొచ్చింది. ఊర్వశి రౌతేలా నకిలీ అంటూ కొందరు చేస్తున్న ట్రోల్స్‌కి గట్టి సమాధానంను ఇచ్చింది. ఇదే సమయంలో మెట్లకు అడ్డుగా ఉన్నావు అంటూ చేస్తున్న విమర్శలపై కూడా ఊర్వశి రౌతేలా స్పందించింది. నా ఫోటో షూట్ కారణంగా మెట్ల దారిని బ్లాక్ చేశానంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ముందుగానే నేను అక్కడ ఫోటోలను దిగేందుకు అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడుకలో పాల్గొన్న సమయంలో నేను అక్కడి ప్రతి రూల్ పాటించాను, అక్కడి వారి నిర్ధేశం ప్రకారం నడుచుకున్నాను. అక్కడి వారిని గౌరవిస్తూ, అక్కడ నిబంధనలను గౌరవిస్తూ నేను రెడ్ కార్పెట్ పై వాక్ చేశాను అంటూ చెప్పుకొచ్చింది. కొందరు కావాలని తనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ట్రోల్స్ పట్టించుకోను, మీరు నన్ను ట్రోల్ చేసినంత మాత్రాన నేను మిమ్ములను ట్రోల్ చేయడానికి డబ్బు వృద్ధా చేసుకోను అంటూ ఊర్వశి రౌతేలా గట్టి కౌంటర్ ఇచ్చింది.

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!

మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం..

నివాస్ సినిమా న్యూస్

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా



టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళ్లు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది.